ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5

జయశంకర్ భూపాలపల్లి

ములుగు

బుధవారం 10 ఏప్రిల్ 2024



రంజాన్ వేళలు

ఇఫ్తార్ : బుధవారం సా. 6.36 గం.

శ్రీ క్రోధి సంబరాలు

- ఇంటింటా ఉగాది వేడుకలు
- షడ్రుచులతో ఆనందోత్సవాలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. పంచాంగ శ్రవణం
- భూపాలపల్లి జిల్లాకు మంచి రోజులేనట!



కాళేశ్వరాలయంలో పంచాంగ శ్రవణంలో భక్తులు

భూపాలపల్లిటౌన్, ఏప్రిల్ 9: శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు జిల్లా వ్యాప్తంగా మంగళ వారం ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే సందడి నెలకొంది. గుమ్మాలకు మామిడితోరణాలతో అలంకరించారు. కుటుంబ సమేతంగా ఇష్టదైవాలకు పూజలు చేసి కొత్త మట్టికుండలో తయారుచేసిన ఉగాది పచ్చడిని తాగారు. దేవుళ్లకు నైవేద్యం సమర్పించి భక్షాలను ఆరగించారు. ఉగాదిని పురస్కరించుకొని జిల్లాలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. భూపాలపల్లి పట్టణం మంజూర్‌నగర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతి దంపతులు కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అలాగే శ్రీభక్తాంజనేయస్వామి, శ్రీ సీతారామాంజనేయస్వామి, శ్రీ చతుర్రూప అయ్యప్ప, శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి, వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. షడ్రుచుల పచ్చడి తయారుచేసి భక్తులకు పంపిణీ చేశారు. పంచాగ శ్రవణం చేశారు. గణపురం మండలంలోని శ్రీగణపేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఉగాది పచ్చడి తయారుచేసి భక్తులకు పంపిణీ చేశారు. మహదేవపూర్ మండలంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి పంపిణీ, ప్రత్యేక పూజలు జరిగాయి. కాటారంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో, రేగొండ మండలం కొడవటంచలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు జరిగాయి. పచ్చడిని పంపిణీ చేశారు. అలాగే మల్హర్, టేకుమట్ల, చిట్యాల తదితర మండలాల్లోని ఆలయాల్లో పూజలు, పంచాంగ శ్రవణాలు జరిగాయి. ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో పంచాంగ శ్రవణాన్ని విన్నారు.

కొన్ని కష్టాలు తప్పవట!

శ్రీ క్రోధి నామ సంవత్సరం కొంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదని వేద పండితులు చెబుతున్నారు. రాజు స్థానంలో కుజుడు, మంత్రి స్థానంలో శని రావడం, మిగతా ఏడు గ్రహాల ఆదిపత్యం ఉండడం మూలంగా ఇబ్బందులు ఎదురవుతాయని అంటున్నారు. ఆహార ధాన్యాల ధరలు పెరుగుతాయని, పంటలు తగ్గుతాయని, అగ్ని ప్రమాదాలు ఉంటాయని చెబుతున్నారు. ఆకలి బాధలతో

మిగతా 8వ పేజీలో...

ములుగు జిల్లాలో ఘనంగా ఉగాది

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- పలుచోట్ల పంచాంగ పఠనం
- పండగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

ములుగు, ఏప్రిల్ 9: జిల్లావ్యాప్తంగా శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఇల్లిల్లూ తెలుగు సంప్రదాయాలతో వెలగిపోయాయి. వేకువజాము నుంచే సందడి నెలకొంది. ముంగిళ్లను శుద్ధిచేసుకోవడం మొదలు పండగ సామాగ్రి సేకరణతో సందడి వాతావరణం నెలకొంది. గుమ్మాలకు మామిడి తోరణాలతో అలంకరించారు. కుటుంబ సమేతంగా ఇష్టదైవాలకు పూజలు చేసి కొత్త మట్టికుండలో తయారుచేసిన షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని తాగారు. దేవుళ్లకు నైవేద్యం సమర్పించి భక్షాలను ఆరగించారు. ములుగులోని రామాలయాలు, నగరేశ్వరస్వామి ఆలయం, రామప్ప రుద్రేశ్వరాలయం, గోవిందరావుపేట, ఏటూరునాగారం, వెంకటాపూర్, వాజేడు, వెంకటాపురం ఆలయాలతోపాటు మంగపేటలోని మల్లూరు హేమాచల క్షేత్రం, తదితర దేవాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అర్చనలు, అభిషేకాల తర్వాత భక్తులు దర్శించుకున్నారు. తెలుగు సంవత్సరం ప్రారంభం రోజున దేవుళ్లను దర్శించుకుంటే శుభాలు జరుగుతాయని విశ్వసించారు. సాయంత్రం వేళ పంచాంగ పఠనం కార్యక్రమాలు జరిగాయి. వేద పండితులు పంచాంగాన్ని చదివి వినిపించారు. రాశుల వారిగా మంచి చెడుల ప్రభావాన్ని వివరించారు. రాష్ట్ర మంత్రి సీతక్క జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. లాభనష్టాలు, కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ అందరూ ముందుకు సాగాలని, దైవానుగ్రహంతో కొత్తపనులు మొదలుపెట్టి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ధరల పెరుగుదల, ప్రకృతి వైపరీత్యాలు..

శ్రీ క్రోధి నామసంవత్సరంలో ప్రజలు కొన్ని సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని వేద పండితుడు సముద్రాల శ్రీనివాసాచార్యులు అన్నారు. ములుగులోని రామాలయంలో మంగళవారం సాయంత్రం పంచాంగ పఠనం చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయని, పాడిపంటల తో పల్లెలు సభిక్షంగా ఉంటాయన్నారు. అయితే తుఫాను, అకాల వర్షాలు కొంత ఇబ్బంది పెడుతాయని తెలిపారు. మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. నిత్యావసర ధరలు అమాంతం పెరిగి స్థిరంగా ఉంటాయని పేర్కొన్నారు. అదేవిధంగా ములుగులోని శ్రీక్షేత్రంలో జరిగిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో వేదపండితులు పొడిచేటి శేషాచార్యులు పంచాంగాన్ని చదివి వినిపించారు. పశుపాలకుడు యముడని, దీంతో పశువులకు సంబంధించి వ్యాధులు ప్రబలుతాయన్నారు. శాస్త్రసాంకేతిక రంగాలలో వృద్ధి ఉంటుం దని తెలిపారు. ఎరుపు రంగు పంటలలో అధిక దిగుబడులుంటాయని వెల్లడించారు. ఈఏడాదంతా ఎలాంటి గ్రహణాలు లేవని తెలిపారు.



ములుగులోని శ్రీక్షేత్రంలో పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ఆకాంక్ష

- రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 10 నుంచి 12 ఎంపీ సీట్లు పక్కా
- బీఆర్ఎస్ చిన్నాభిన్నం చేసిన ఆర్థిక వ్యవస్థను గాడినపెడుతున్నాం..
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

కాటారం, ఏప్రిల్ 9: అన్ని వర్గాల ప్రజల కోసం వేలాది కిలోమీటర్లు పాదయాత్ర చేసిన రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలన్నదే తమ ఆకాంక్ష అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మండలంలోని తన స్వగ్రామం ధన్వాడలో మంగళవారం జరిగిన ఉగాది వేడుకల్లో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పరిపాలన వ్యవస్థ అనేది నిరంతర ప్రక్రియ అని తెలియకుండా కొందరు ప్రతిపక్ష నేతలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పరుగెత్తిస్తాం..కూలుస్తాం..అంటూ ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయగా దాన్ని గాడినపెడుతున్నామన్నారు. ప్రజలిచ్చిన ఆశీర్వాదంతో గెలుపొందిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉందని ఢంకా బజాయించి చెబుతున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీల్లోని పలు అంశాలను అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు.

రాష్ట్రంలోని మహిళల్లో 80శాతం మందికి ఉచిత బస్సు ప్రయాణం ఉపయోపడుతోందన్నారు. దీనికి ప్రభుత్వం ఆర్టీసీకి నెలకు సుమారు రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తోందని తెలిపారు. పేదవర్గాలకు చేయూతనందించడానికి గ్యాస్ సిలిండర్ రూ.500కే అందిస్తున్నామన్నారు. 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌నందించే పథకం పలు గ్రామాల్లో వంద శాతం ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని వివరించారు. మరికొన్ని గ్రామాలు, పట్టణాల్లోని స్లమ్ ఏరియాల్లో 70-90శాతం లబ్ధి చేకూరుతోంద న్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వైద్యసాయం అందిస్తున్నామని చెప్పారు. ఉద్యోగులకు నెలలో మొదటి తేదినే జీతాలు అందిస్తున్నామన్నారు. బలహీన, అట్టడుగు వర్గాల వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆ వర్గాల ప్రజలకు ఆర్థిక, రాజకీయశక్తి పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో కొంత ఇబ్బంది ఏర్పడ్డప్పటికీ అన్ని వర్గాల ప్రజలకు చేయూనందించే పథకాలు అమలు చేయడంలో వెనుకంజవేసే ప్రసక్తే రాదన్నారు. మేనిఫెస్టోలో రూపొందించిన అంశాలను ఐదేళ్ల పాలనలో అమలు చేయకుంటే ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష పార్టీల నేతలు కొంపలు మునిగిపోయినట్లు అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే అడ్డగోలుగా మాట్లాడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు పడతాయని బీఆర్ఎస్, బీజేపీ నేతలు కుయుక్తులు పన్నుతున్నారని మండిపడ్డారు. వాస్తవాలేమిటో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందన్నారు. తాగు, సాగునీరు విషయంలో ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళికలతో పనిచేస్తోందని అన్నారు. కాంగ్రెస్ కరువు తెచ్చిందని వాదించడం దుర్మార్గమైన చర్యని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ సైనికుల్లా పనిచేసి రాహుల్ గాంధీని ప్రధాని చేయడం, పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలుపించడమే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎరవెల్లి విలాస్‌రావు, మండల అధ్యక్షుడు చీమల సందీప్, డీసీసీ ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, నాయకులు రాజేందర్, తెప్పల దేవేందర్, కిషన్‌నాయక్, రమేష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హేమాచల క్షేత్రంలో పల్లకీ సేవ



హేమాచల క్షేత్రంలో పల్లకీ సేవ నిర్వహిస్తున్న అర్చకులు, ఉద్యోగులు

మంగపేట, ఏప్రిల్, 9: మండలంలోని మల్లూరు హేమాచల కొండలపై వెలిసియున్న ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉగాది సందర్భంగా ఉత్సవ మూర్తులకు మంగళవారం అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పట్టువస్త్రాలు, దండలతో సుందరంగా అలంకరించి పల్లకీలో అధిరోహించి కొండపై పల్లకీ సేవను చేపట్టారు. సన్నాయి, వాయిద్యాల మధ్య తిరువీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం విశ్రాంతి మంటపం వద్ద అధిరోహించి పంచాంగ శ్రవణాన్ని చేపట్టారు. ఆలయ ఈవో శ్రవణపు సత్యనారాయణ, చైర్మన్ నూతలకంటి ముకుందం, ఆలయ ప్రధానార్చకులు కైంకైర్యం రాఘావాచార్యులు, ముక్కమల్ల రాజశేఖరశర్మ, అర్చకులు పవన్‌కుమారాచార్యులు, ఈశ్వర్‌చంద్‌శర్మ, వెంకగనారాయణశర్మ, అనిపెద్ది మురళీ కృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధ మతాన్ని చాటిచెప్పిన మహనీయుడు రాహుల్

- భారత బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు శ్యామ్



పండిత్ రాహుల్‌కు ఘనంగా నివాళులు అర్పిస్తున్న బౌద్ధ మహాసభ నాయకులు

భూపాలపల్లిటౌన్, ఏప్రిల్ 9: బౌద్ధ మతాన్ని దేశ వ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు మహా పండిత్ రాహుల్ సాంకృత్యాయన్ అని భారత బౌద్ధ మహాసభ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కోల శ్యామ్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పండిత్ రాహుల్ సాంకృత్యాయన్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ వినోద్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా శ్యామ్ హాజరయ్యారు. నలంద విశ్వ విద్యాలయం కొంతమంది దుండగుల చేతిలో అగ్నికి ఆహుతి అయిన నేపథ్యంలో వేలాది పుస్తకాలను రవాణా లేని సందర్భంలో కంచరగాడిదల మీద మహా పండిత్ రాహుల్ దేశానికి తీసుకొచ్చారని అన్నారు. బౌద్ధ మత ఔన్నత్యాన్ని, మానవతా విలువలను, సమానతాన్ని గురించి చక్కగా వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు మేకల శ్రీనివాస్, క్రాంతికిరణ్, జిల్లా కోశాధికారి రామిళ్లరవి, సలహాదారులు ముద్దమల్ల భార్గవ్, మంతెన సమ్మయ్య, అడ్వకేట్ రత్నం కిరణ్, దాసరి కిరణ్, దుర్గం బిక్షపతి, అనిల్, రాజేష్‌లోకండే, ఇనుగాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

మల్హర్, ఏప్రిల్ 9: మండల కేంద్రమైన తాడిచర్లలో మంగళ వారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ మాట్లాడుతూ మాదిగలను కాంగ్రెస్ మోసం చేస్తోందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో 13 శాతం, 80 లక్షల మంది మాదిగలకు ఒక్క ఎంపీ టికెట్ కూడా కేటాయించకపోవడం దారుణమని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిరంకుశపాలనకు సమాధి కడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంథని సమ్మయ్య, పులిగంటి రాములు, నారమల్ల నవీన్, ఇందారపు సిద్దు, కేసారపు బాలయ్య, ఇందారపు మహేష్ తదితరులు ఉన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆలయాలపై పట్టింపేదీ?

- పాలక మండళ్లు లేక నిర్వహణ అస్తవ్యస్తం
- ఆదాయ, వ్యయాలపై కొరవడిన పర్యవేక్షణ
- పట్టింపు లేక ఆలయ ఆస్తులు అన్యాక్రాంతం
- ఇష్టారాజ్యంగా దేవాదాయ శాఖ అధికారుల తీరు



మేడారం సమ్మక్క సాలరమ్మ జాతర (ఫైల్)

హనుమకొండ, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి) : పాలకమండళ్లు లేకపోవడంతో ఉమ్మడి జిల్లాలోని ఆలయాల నిర్వహణపై పట్టింపులేకుండా పోతోంది. పర్యవేక్షణ లేకపోవడంతో ఆలయాల ఆదాయ, వ్యయాలపై పారదర్శకత, నియంత్రణ కొరవడుతోంది. మరోవైపు ఆలయాల ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నాయి. దీంతో దేవాదాయశాఖ అధికారులది ఆడిందే ఆట.. పాడిందే పాటగా సాగుతోంది. ఉమ్మడి జిల్లాలో పలు చిన్న, పెద్ద ఆలయాలకు చాలా సంవత్సరాలుగా ధర్మకర్తల మండళ్లు లేవు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలయాలకు ధర్మకర్తల మండళ్లను నియమించడం మరిచిపోయింది. కొన్ని ఆలయాలకు తప్ప చాలా గుడులకు పదేళ్లుగా ధర్మకర్తల మండళ్లను నియమించలేదు.

మూడంచెల వ్యవస్థ

దేవాదాయ, ధర్మాదాయ చట్టం ప్రకారం దేవాలయాల పరిపాలనకు మూడంచెల వ్యవస్థ ఉంటుంది. అవి 6ఏ, 6బీ, 6సీ దేవాలయాలు. దేవాలయాల ఆదాయాన్ని బట్టి ఈ వర్గీకరణ జరుగుతుంది. 6ఏ ఆలయాలకు దేవా దాయ శాఖ కమిషనర్, 6బీ ఆలయాలకు డిప్యూటీ కమిషనర్, 6సీ దేవాలయాలకు అసిస్టెంట్ కమిషనర్ పరిపాలనా నియంత్రణలో ఉంటాయి. ఈ ఆలయాల కు ధర్మకర్తల మండళ్లను ఏడాది కాలపరిమితితో ప్రభు త్వం నియమించాల్సి ఉంటుంది. ఈ ధర్మకర్తల మండ ళ్ల తీర్మానం ప్రకారం ఆలయాల పరిపాలన నిర్వహిం చడానికి ప్రతీ దేవాలయానికి ఒక కార్యనిర్వహణాధి కారి ఉంటాడు.


ఈవోలే దిక్కు:

ఏళ్ల తరబడి ఆలయాలకు ధర్మకర్తల మండళ్లను నియమించకుండా ఈవోల ద్వారానే చట్టవిరుద్ధంగా ఆలయాల నిర్వహణను కొనసాగిస్తున్నారు. ఆలయాల ఆదాయాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఆలయేతర కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. నగరంలోని మూడు దేవాలయాల నుంచి రూ 3.50 కోట్లకుపైగా నిధులను అధికారులు వాడుకోవడం ఇందుకు ప్రత్య క్ష ఉదాహరణ. ఒకవేళ ధర్మకర్తల మండళ్లు ఉంటే ఇలాంటివాటిని అడ్డుకునేవారు. అధికారుల తీరును నిలదీసేవారు. 1966లో కాసు బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దేవాదాయ శాఖ మంత్రిగా పీవీ నర్సింహారావు దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఒక చట్టాన్ని తీసుకువచ్చారు. 1987 వరకు దేవాలయాల పరిపాలన ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సజావుగా సాగింది. 1987లో ఎన్‌టీఆర్ ప్రభుత్వం ఆలయాలలో అర్చకులు , ఇతర వంశపారంపర్య హక్కులను రద్దు చేస్తూ చట్టాన్ని తీసుకువచ్చింది. అప్పటి నుంచి ఆలయాలు అనేక ఒడిదుడుకులకు లోనుకావడమే కాకుండా ఆలయాలపై అధికారులది ఇష్టారాజ్యంగా మారింది. ఆలయ నిధులు దుర్వినియోగం మితిమీరిపోయింది. ఆ తర్వాతల ఒకరిద్దరు తప్ప దేవాదాయ శాఖ మంత్రులుగా వచ్చినవారు కూడా ఆలయాల అభివృద్ధిని పెద్దగా పట్టించుకోలేదు. వాటి నిర్వహణను పటిష్టపరచలేదు. మంత్రులు కూడా ఆలయాలను అధికారులకే వదిలేసారు. దీనితో చాలా ఆలయాలు ప్రభుత్వ కార్యాలయాలుగా మారిపోయాయి.

ఉత్సవ కమిటీలకే పరిమితం..

ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన దేవాలయాలు అనేకం ఉన్నాయి. భద్రకాళి దేవాలయం, మెట్టు రామలింగేశ్వరాలయం, భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయం, అయినవోలులోని మల్లికార్జున స్వామి దేవాలయం, పాలకుర్తిలోని సోమేశ్వర స్వామి దేవాలయం, జీడికల్లులోని సీతారామ చంద్రస్వామి దేవాలయం, చిలుపూరు వెంకటేశ్వర స్వామి ఆలయం, కొడవటూరు సిద్దేశ్వరాలయం తదితర దేవాలయాలు వీటిలో ఉన్నాయి. ఈ ఆలయాలకు భారీ ఎత్తున భక్తులు వస్తుంటారు. ఇక పర్వదినాల్లో వేలాదిగా దర్శించుకుంటారు. ఈ ఆలయాల్లో కొన్నిటిలో సంక్రాంతి మొదలు ఉగాది వరకు జాతరలు పెద్ద ఎత్తున జరుగుతుంటాయి. ఏటా బ్రహ్మోత్సవాలు, ఇతర ఉత్సవాలను కూడా నిర్వహిస్తారు. భద్రకాళి దేవాలయంలో ఏడాదిలో నాలుగు సార్లు నవరాత్రి ఉత్సవాలతో పాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. శివాలయాల్లో శివరాత్రి మహోత్సవాలు ఉంటాయి. ఇక ప్రతీ రెండేళ్లకు ఒక సారి సమ్మక్క సారలమ్మ

మిగతా 8వ పేజీలో...



కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయం



అయినవోలు మల్లికార్జున స్వామి దేవాలయం



మడికొండలోని మెట్టురామలింగేశ్వరాలయం

ఎడ్ల బండి బోల్తాపడి మహిళ మృతి


- మరొకరికి స్వల్ప గాయాలు



కాత్రేవుల రాజక్క (ఫైల్)

మహదేవపూర్ రూరల్, ఏప్రిల్ 9: ఎడ్ల బండి బోల్తాపడి మహిళ మృతి చెందింది. ఆమె భర్తకు స్వల్ప గాయాలయ్యాయి. మండలంలోని రాపల్లికోట గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కాత్రేవుల రాజక్క(52), లచ్చిమల్లు దంపతులు సోమవారం ఉదయం రాపల్లికోట శివారు ప్రాంతంలో ఉపాధిహామీ పనులకు వెళ్లారు. అనంతరం ఎండిన కట్టెల కోసం సమీప అడవికి ఎండ్లబండిపై వెళ్లారు. తిరిగి వస్తున్న క్రమంలో బండి బోల్తాపడింది. దీంతో ఇద్దరూ దాని కిందే ఉండిపోయారు. వారిని బయటకు తీసే వారు లేకపోవడంతో రాజక్కకు తీవ్ర రక్తస్రావమై ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. లచ్చిమల్లుకు స్వల్పగాయాలయ్యాయి. కొన్ని గంటల తర్వాత అటువైపు వెళ్లిన వారు రాజక్క మృతదేహాన్ని, లచ్చిమల్లును బయటకు తీశారు. మంగళవారం ఉదయం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహదేవపూర్ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. రాజక్క కొడుకు రవికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు చెప్పారు.

SUMMER FAMILY ENTERTAINER **నేడే** చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
11.00,2.30,6.00,9.30	11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా
11.00,2.30,6.00,9.15	11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15	11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00, 11.45,12.45,2.00,2.45,3.45, 5.00,7.35,8.00,10.35,11.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10, 3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50, 3.45,4.05,7.00,7.20,10.15,10.35	నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25, 4.10,7.00,7.35,10.30,11.00	సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.35,10.50,1.00,4.00,4.40,7.25,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,10.00,12.25,1.35,3.50, 6.50,7.15,10.20,10.40	సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,9.20,10.15,12.25,12.45,3.50, 4.00,4.10,7.15,7.35,10.40,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10	సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 9.55,1.20,4.05,7.45,11.00	పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.55,1.20,4.05,7.45,11.00
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 9.35,11.45,1.00,4.15,4.45,7.25,10.50	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,11.00,1.10,4.30,7.50,10.10,11.10	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.00,1.30,4.30,7.40,10.45
గలేరియా - పంజాగుట్ట 9.35,11.20,1.00,4.15, 4.55,7.25,7.40,10.50	సుధా - శాలిబండ 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10	మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,10.00,11.00,12.15,3.30, 5.00,6.45,9.30,10.00,11.00
ఐకాన్ - హైటెక్‌సిటీ 9.20,10.15,12.45,4.00,4.25,7.10,10.35	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,11.00,1.10,4.30,7.50,10.10,11.10	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 7.00,7.30,8.00,9.00, 10.15,11.15,1.30,2.45, 4.45,8.00,10.45,11.15
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.00,1.10,4.25,4.45,7.35,10.30,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 9.30,1.15,12.45,1.05, 3.55,7.05,7.30,10.20	స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,11.00,1.15, 4.30,6.45,7.45,10.55
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 9.35,10.15,1.00,4.15,4.50,7.25,10.50	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,10.40,1.35,4.30, 4.40,7.45,10.40,10.50	టివోలి - సికింద్రాబాద్ 10.00,1.10,4.20,7.35,10.50
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.10,1.00,4.25,7.35,11.00	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.00,1.05,4.10,7.25,10.45
		శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా
11.15,2.30,6.30,9.30	11.15,2.30,6.00,9.30
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్
11.30,2.30,6.30,9.30	11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.50,8.35	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.10,1.15,7.45,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30,7.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.15,4.20,7.20,10.25	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,4.30,7.40	సినిమాస్ - బాలానగర్ 1.30,7.50
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.25,4.05,10.35	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,4.45,10.40	సినిమాస్ - చందానగర్ 1.30,7.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,4.20,7.55,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55,7.55	సినీటౌన్ - మియాపూర్ 10.10,7.50
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.05,7.45	పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.55,7.55	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,7.50
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50,7.35,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 11.30,1.40,7.50	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,4.45
గలేరియా - పంజాగుట్ట 10.20,7.45,10.50	సుధా - శాలిబండ 2.10,11.05	మూవీటైమ్ - అమీర్‌పేట 1.30,7.00
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.25,4.05,10.35	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.30,1.40,7.50	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 2.30,10.55
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.15,5.10,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.40,1.15,10.25	స్కైమాల్ - సనత్‌నగర్ 10.00 pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.50,4.50,10.40	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.25,7.20,10.25	టివోలి - సికింద్రాబాద్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.00,7.40	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,4.20,10.45	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,4.30
అట్రియమ్ - గచ్చిబౌలి 10.25,4.05,10.35	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,7.25,10.35	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,9.30
ఎస్2 నోము - మల్లాపూర్ 1.00,7.40	ఏషియన్ రాధిక - కాప్రా 4.20,10.20	షా షహెన్‌షా - చింతల్ 11.15,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.25,4.40,7.25	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.35,4.45,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,4.30,7.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.30,4.40,10.20	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,1.30,4.20,10.45

శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	సూపర్ 70ఎంఎం - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
తాళ్లూరి 70 ఎ/సి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట	ఆరాధన 70ఎంఎం - తార్నాక	

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	మిరాజ్ సినిమాస్ - చందానగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	సినీటౌన్ - మియాపూర్
ఎస్2 నోము - మల్లాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట్
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్య - కవాడిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్	షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్

GLOBAL CINEMAS RELEASE

ADVENTUROUS BLOCKBUSTER **నేడే** చూడండి



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES జగదాంబ 70- ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎ/సి - దిల్ సుఖ్ నగర్ 11.15,2.15,6.15,9.15	ఇంద్ర పద్మావతి 70- కాచిగూడ 9.15 pm
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15	అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్
	కుమార్ 70 ఎ/సి - కాచిగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,3.50,8.40	ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,7.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.50,7.45,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,4.25,7.20,10.20	జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,8.00,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.30,7.50,10.50	నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35,7.55,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.30,2.30,8.05,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,5.00,10.40	సినిమాస్ - బాలానగర్ 11.00,7.50,10.40
ఆర్.కె. - బంజారాహిల్స్ 2.35,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.10,8.20,11.20	సినిమాస్ - చందానగర్ 11.00,7.50,10.40
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.25,8.00,11.00	పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.10,8.20,11.10	సినీటౌన్ - మియాపూర్ 2.35,11.00
గలేరియా - పంజాగుట్ట 10.45,8.00,11.00	మంత్రామాల్ - అత్తాపూర్ 11.20,8.20,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.35,11.00
ఐకాన్ - హైటెక్‌సిటీ 2.10,7.50,10.50	సుధా - శాలిబండ 2.10,8.20,11.10	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,10.45
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.05,7.50,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.20,7.45,10.35	మూవీటైమ్ - అమీర్‌పేట 7.15 pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 11.15,8.00,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30,4.25,7.30,10.20	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 1.45,7.45
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.50,4.40,10.30	సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00,4.35,7.30,10.40	స్కైమాల్ - సనత్‌నగర్ 7.45 pm
అట్రియమ్ - గచ్చిబౌలి 2.25,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 11.00,4.35,7.40,10.30	టివోలి - సికింద్రాబాద్ 12.00,8.00
ఎస్2 నోము - మల్లాపూర్ 10.50,4.40,10.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.05,4.35,7.25,10.30	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 11.15,2.30,6.30,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,7.35,10.30	ఏషియన్ రాధిక - కాప్రా 4.25,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45,7.30,10.30
		మూవీమ్యాక్స్ - మౌలాలి 1.15,7.45
		జె.పి.సినిమాస్ - చందానగర్ 11.05,1.40,7.35,10.35

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
SVC జెమిని 70ఎంఎం - మంచిర్యాల

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	జిఎస్ఎమ్ - మదీనగూడ
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్	ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	అట్రియమ్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
గలేరియా - పంజాగుట్ట	ఎస్2 నోము - మల్లాపూర్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఐకాన్ - హైటెక్‌సిటీ	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC శ్రీలక్ష్మిఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి
11.15,2.30,6.15,9.30	11.45,2.45,6.45,9.45
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్
11.15,2.30,6.15,9.30	11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,1.30,4.00,6.30,9.00,11.30	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.05,1.00,2.05, 4.00,7.00,8.00,10.00	సినిమాస్ - బాలానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.55,1.40,4.10,7.55,10.45	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.05,1.05,4.05,4.50,7.50,10.50	సినిమాస్ - చందానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,4.25,7.25,10.25	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.15,4.15,4.50,7.50,10.50	సినీటౌన్ - మియాపూర్ 10.05,1.05,4.45,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,11.00,2.00,5.00,8.00,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.40,2.00,8.10,11.15	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.00,4.45,7.20,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.05,1.05,4.45,7.30,11.10	పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,1.40,1.55,4.50,7.40,11.15	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,4.45,7.30,10.30
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.15,1.15,4.25,7.40,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.55,4.50,7.45,10.10	మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,2.15,4.30,8.15,10.30
గలేరియా - పంజాగుట్ట 10.15,1.15,2.45,4.25,7.40,10.40	సుధా - శాలిబండ 11.05,1.30,1.55,4.45,7.35,10.25,11.00	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,11.00
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.00,1.00,4.10,7.25,10.25	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50,1.35,5.05,8.00,10.10	స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,7.45,10.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,1.25,4.35,7.50,10.50	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.00,1.30,4.30,7.15,10.25	టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.50,10.40
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.15,1.15,4.25,7.40,10.40	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.30,4.45,7.30,10.40	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.15,2.00,4.45,7.30,10.30
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.00,1.35,4.35,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.35,1.30,4.40,7.25,10.15	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
అట్రియమ్ - గచ్చిబౌలి 10.00,1.00,4.10,7.25,10.25	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.30,4.30,7.45,10.35	షా షహెన్‌షా - చింతల్ 11.30,2.45,6.30,9.45
ఎస్2 నోము - మల్లాపూర్ 10.00,1.35,4.35,7.50,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.45,4.35,7.30,10.30	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00,1.35,4.35,7.45,10.25	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.40,7.40,10.40	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,1.00,4.00,5.45, 7.00,8.30,10.00,11.15
ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,1.00,4.50,7.50,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45,1.30,4.15,7.30,10.40	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.25,1.30,4.25,7.35,10.30
	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.45,1.45,4.45,7.45,10.45	

తారకరామ 70 - కాచిగూడ 11.15,2.15,6.00,9.00	ముక్త 35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	స్వప్న 70 - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
తాళ్లూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	SV సినీప్లెక్స్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00
రంగ 70 - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00	శుక్రవారం నుండి
శ్రీ కృష్ణ 70 - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
	వైజయంతి 70ఎంఎం - నాచారం
	గణేష్ 70ఎంఎం - శంషాబాద్
	ముకుంద్ ఎ/సి - మేడ్చల్

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

SHIVA SAI FILMS 9030161717

A NEW AGE CRIME COMEDY **నేడే** చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am	తాళ్లూరి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55,8.05	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
పివిఆర్ - ముసారాంబాగ్ 11.05,4.50	సినిమాస్ - బాలానగర్ 1.00,8.00
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm	సినిమాస్ - చందానగర్ 1.00,8.00
అట్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05	సినీటౌన్ - మియాపూర్ 5.35pm
ఎస్2 నోము - మల్లాపూర్ 5.15pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.35pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45am
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్ఎల్ఎస్ - గచ్చిబౌలి 1.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్ 4.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.15pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్ 5.10pm	షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ 8.00pm	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.00pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.20pm

ఎస్2 - వరంగల్	గోల్డ్ - మంచిర్యాల	నటరాజ్ - నిజామాబాద్	శ్రీరామ ఎ/సి - జగిత్యాల
శ్రీదేవి - హన్మకొండ	మల్టీప్లెక్స్ - గద్వాల్	జెఆర్ మాల్ - ఆర్మూర్	శాంతమహల్ - ఆదిలాబాద్
శ్రీనివాస 70 - ఖమ్మం	శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ	తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీనివాస 70 - సిద్దిపేట
శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	GHR సినిమా - కోదాడ	ఊర్వశి - గోదావరిఖని
శివ 70 - కరీంనగర్	వేణు - నిజామాబాద్	తిరుమల - సూర్యాపేట	విష్ణురూప - కొత్తగూడెం
			మరాఠీ సినిమాస్ - రాయచూర్

GLOBAL CINEMAS RELEASE

అడవులను రక్షించుకుందాం

నివారణకు అటవీశాఖ చర్యలు

- ఫైర్‌లైన్లు ఏర్పాటు చేస్తున్న అధికారులు
- ప్రజలకు చైతన్య కార్యక్రమాలు
- జిల్లాలో లక్షా 40వేల హెక్టార్ల అడవులు

అగ్ని ప్రమాదాలతో అటవిసంపదకు ముప్పు

గూడూరు, ఏప్రిల్ 9 : వేసవి వచ్చిందంటే చాలు.. అగ్ని ప్రమాదాలతో అటవీ సంపద కాలి బూడిదవుతోంది. ఏటా ఈ ప్రమాదాల వల్ల వేలాది వృక్షాలు దగ్ధమవుతున్నాయి. అడవుల్లో జరుగుతున్న అగ్నిప్రమాదాలపై ప్రజలకు పూర్తిగా అవగాహన కరువైంది. సమీప ఊళ్ల ప్రజలు వంటచెరుకు, పశువుల మేతకోసం వెళ్లిన సమయంలో నిప్పు పెడుతుండడం తోనూ అడవులు కాలిపోతున్నాయని అధికారులు గుర్తించారు. తునికాకు సేకరణలో భాగంగా ప్రూనింగ్ (కొమ్మకొట్టె కార్యక్రమం) చేస్తున్న సమయంలో ఏటా అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వాటి నివారణకు అటవీశాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా.. అటవీ సంపదకు నష్టం జరుగుతూనే ఉంది.

ముందు జాగ్రత్త చర్యలు..

వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో అడవుల్లో అగ్ని రాజుకొని వన సంపద కాలిపోతుండగా అటవీశాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా అటవీ ప్రాంతంలో ఫైర్‌లైన్లు ఏర్పాటు చేసి వృక్షాలు కాలకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లాలోని గంగారం, కొత్తగూడ, గూడూరు, బయ్యారం, డోర్నకల్, తొర్రూరు, మహబూబాబాద్ రేంజ్ పరిధిలో విస్తరించి ఉన్న అడవిలో చెట్ల నుంచి నేలరాలిన ఆకులను సుమారు 300 కిమీ.. దూరం వరకు పేర్చి నిప్పంటిస్తున్నారు.



దీంతో ఫైర్‌లైన్ ఏర్పాటవుతుంది. ఒక వేళ ఆకస్మాత్తుగా అడవిలో మంటలు చెలరేగినా ఫైర్‌లైన్ వరకు మంటలు వ్యాపిస్తాయి. మిగిలిన అటవీప్రాంతం మొత్తం సంరక్షిచబడుతుంది.

వచ్చేది వేసవి కావడంతో..

వచ్చేది వేసవి కావడంతో అడవులకు నిప్పంటుకుంటే నష్టం ఎక్కువగా ఉంటుందని భావిస్తున్న అటవీ శాఖ అధికారులు ఫైర్‌లైన్లను ఏర్పాటు చేసి అడవులను సంరక్షించే పనిలో నిమగ్నమయ్యారు. త్వరలో తునికాకు సేకరణ కూడా జరగనుంది. దీంతో అడవిలోకి వెళ్లే కూలీలు, రోడ్డు మార్గం ద్వారా ప్రయాణికులు ధూమపానం చేస్తూ నిప్పును ఆర్పకుండా పడేస్తారు. ఈ క్రమంలో అడవులకు నిప్పంటుకునే ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయి. ఫైర్‌లైన్ల ద్వారా నిప్పంటుకునే ప్రమాదాలు చాలా తక్కువగా ఉండటంతో పాటు ఒకవేళ నిప్పంటుకున్న మంటలను ఆర్పేందుకు ఫైర్‌లైన్లు దోహదం చేస్తాయి. గతనెల రోజులుగా వివిధ రేంజ్‌ల పరిధిలో ఎఫ్‌డీవోలు, రేంజ్ అధికారుల ఆధ్వర్యంలో ఈ పనులు చురుగ్గా జరుగుతున్నా యి. ఇందుకోసం ప్రతి అటవీ శాఖ రేంజ్ పరిధిలో ఇప్పటికే 8 మందిని టీంగా ఏర్పాటు చేసి నిరంతరం అడవుల్లో గస్తీ ఏర్పాటు చేశారు. వీరు ప్రాంతంలో మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకుంటారు. సిబ్బంది ఫైర్‌లైన్లు ఏర్పాటు చేయడం, లైను ఏర్పడే వరకు రక్షణగా అక్కడే కాపలా ఉంటారు.

అటవీ సంపద రక్షణకు..

ముందస్తు ఫైర్‌లైన్ల ద్వారా అడవిలో ఉండే వృక్షాలు, ఇతర అడవీ సంపద, జంతు రక్షణకు సైతం చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక్కడి అటవీ ప్రాంతంలో జంతువుల సంచారం అధికంగా ఉండటంతో, ఫైర్‌లైన్లు ఏర్పాటు చేస్తే అడవిలో వేసవిలో సైతం జంతువులు స్వేచ్ఛగా సంచరించేందు కు వీలు ఏర్పడుతుందని అటవీ శాఖ అధికారులు తెలుపు తున్నారు.

జిల్లాలో అడవుల విస్తీర్ణం లక్షా40 వేల హెక్టార్లు

మహబూబాబాద్ జిల్లాలో అడవుల విస్తీర్ణం లక్షా 40 వేల హెక్టార్లు వ్యాపించి ఉంది. అడవుల శాతం 45 కాగా, 80 సెక్షన్లు, 150 బీట్లు ఉన్నాయి. ఏటా ఈ ఫైర్‌లైన్లు ఏర్పాటుతో అడవులు అగ్నికి ఆహుతి కాకుం డా ఉండేందుకు దోహదం చేస్తాయి. దీంతో అటవీ సంపదకు నష్టం వాటిల్లకుండా ఉంటుంది. అటవీ ప్రాంతంలో మంటలు అంటుకున్న వెంటనే అధికారులు సిబ్బందిని అప్రమత్తం చేసి మంటలను అదుపులోకి తెస్తున్నారు. అంతే కాకుండా మంటలు అంటుకున్న విషయం ఫారెస్టు సర్వే ఆఫ్ ఇండియా వారు కూడా డెహ్రాడూన్‌లో ఉన్న ఉపగ్రహం ద్వారా గుర్తించి ఏరియా అటవీ అధికారులకు సమాచారాన్ని అందచేస్తుంది.



బ్లోయర్‌తో మంటలను ఆర్పుతున్న అటవీ సిబ్బంది

ఫైర్‌లైన్స్ ఏర్పాటు చేసేది ఇలా..

అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణలో భాగంగా అటవీశాఖ అధికారులు అటవీప్రాంతంలో ఫైర్‌లైన్స్ ఏర్పాటు చేస్తారు. అటవీప్రాంతంలోని కాలిబాటలో ఐదుమీటర్ల వెడల్పుతో వీటినిఏర్పాటు చేయడం జరుగుతుంది. చుట్టుపక్కల ఉన్న ఎండిన ఆకులను కాలిబాటలో పరిచి నిప్పంటిస్తారు. ఒకవేళ ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి మంటలు చేలరేగిన ఈ దారి వరకే మంటలు వ్యాప్తి చెంది ఆరిపోతాయి. మిగతా ప్రాంతానికి మంటలు వ్యాప్తి చెందకుండ ఫైర్‌లైన్స్ అరికడతాయి. అడవుల రక్షణకు ప్రతియేట అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో వేసవి ప్రారంభంలో ముందస్తు చర్యలు చేపడతారు. ఫైర్‌లైన్స్ ద్వార దాదాపు రెండు కిలోమీటర్ల మేర ఏర్పాటు చేయడం ద్వార అగ్నిప్రమాదాలు చోటు చేసుకోకుండ అరికట్టవచ్చని అధికారులు చెబుతున్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈసారి ఫైర్‌లైన్స్ టార్గెట్‌ను తగ్గించడం గమనార్హం.

చైతన్య కార్యక్రమాలు..

వేసవి కాలంలో అడవుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు గ్రామంల్లో ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందుకోసం ఇప్పటికే గ్రామాల్లో అగ్ని ప్రమాదాలపై అడవికి నిప్పు-పర్యావరణానికి ముప్పు పేరిట కార్యక్రమాలు చేపడుతున్నారు. అడవులు దగ్ధం అయితే మానవాళికి ఏ విధంగా నష్టం జరుగుతందనే దానిపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. అడవుల్లో మంటలు వ్యాపించినట్లయితే తక్షణమే మంటలు ఆర్పేలా చర్యలు తీసుకుంటున్నారు.



అటవీశాఖ ఆధ్వర్యంలో అటవికి నిప్పంటించవద్దంటూ చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న కళాకారులు, అధికారులు

జిల్లాలో అడవుల విస్తీర్ణం లక్షా 40 వేల హెక్టార్లు

మహబూబాబాద్ జిల్లాలో అడవుల విస్తీర్ణం లక్షా 40 వేల హెక్టార్లు వ్యాపించి ఉంది. అడవుల శాతం 45 కాగా, 80 సెక్షన్లు, 150 బీట్లు ఉన్నాయి. ఏటా ఈ ఫైర్‌లైన్లు ఏర్పాటుతో అడవులు అగ్నికి ఆహుతి కాకుండా ఉండేందుకు దోహదం చేస్తాయి. దీంతో అటవీ సంపదకు నష్టం వాటిల్లకుండా ఉంటుంది. అటవీ ప్రాం తంలో మంటలు అంటుకున్న వెంటనే అధికారులు సిబ్బందిని అప్రమత్తం చేసి మంటలను అదుపులోకి తెస్తున్నారు. అంతే కాకుండా మంటలు అంటుకున్న విషయం ఫారెస్టు సర్వే ఆఫ్ ఇండియా వారు కూడా డెహ్రాడూన్‌లో ఉన్న ఉపగ్రహం ద్వారా గుర్తించి ఏరియా అటవీ అధికారులకు సమాచారాన్ని అందచేస్తుంది.

శాటిలైట్ ద్వారా సమాచారం..

అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే సమాచారం అందించేందుకు అటవీ శాఖ ప్రధాన కార్యాలయంలో ఫైర్ కంట్రోల్ రూం ఏర్పాటుచేశారు. శాటిలైట్ ద్వారా వచ్చే సమాచారాన్ని చేరవేస్తుంది. జిల్లాలో ఎక్క డైనా అటవీప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించి మంటలు చేలరేగితే ఆ ప్రాంతానికి తక్షణమే సమాచారం అందించే వీలు ఉంటుంది. దీంతో ఫారెస్టు అధికారులు అప్రమత్తమై ఆయా ప్రాంతాలకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువస్తారు.

అడవికి నిప్పంటించొద్దు ..

చంద్రశేఖర్, ఎఫ్‌డీవో, గూడూరు



అటవీ ప్రాంతంలోకి వెళ్లే పశువుల కాపర్లు, రోడ్డు మార్గం ద్వారా వెళ్లే ప్రయాణీకులు ఉద్దేశ పూర్వకంగా లేదా ఆదమరిచి కానీ అడవిలో నిప్పు పెట్టొద్దు. మంటలు వ్యాప్తి చెందేందుకు కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. అడవుల్లో నిప్పు పెట్టినట్లయితే శిక్షాగా పరిగణించి చర్యలు తీసుకుంటాం. ముఖ్యంగా అటవీ ప్రాంతం వెళ్లేవారు ఎట్టి పరిస్థితుల్లోను మంటలు పెట్టవద్దు. ఆటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు ఏర్పడకుండా ఉండేందుకు ఫైర్‌లైన్లు ఏర్పాటు చేశాం. వీటి ద్వారా అడవుల్లో ఉన్న వృక్ష సంపదకు నష్టం వాటిల్లకుండా ఉంటుంది.

భద్రాద్రి రాములోరి తలంబ్రాలు ఇళ్లవద్దకే..



- కార్గో ద్వారా పంపిణీకి ఆర్టీసీ చర్యలు
- ఈనెల 17 వరకు బుకింగ్‌కు అవకాశం
- రూ.151 చెల్లించి వివరాలు నమోదు చేసుకోవాలి

న్యూశాయంపేట, ఏప్రిల్ 9 : శ్రీరామ నవమి సందర్భంగా దక్షిణ అయోధ్య భద్రాచలంలో నిర్వహించే సీతారామచంద్రస్వామి తిరుకల్యాణానికి వెళ్లలేని భక్తులు ఇళ్ల వద్దే తలంబ్రాలను పొందేలా ఆర్టీసీ ప్రణాళిక రూపొందించింది. దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి తలంబ్రాలను కార్గో ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టింది. గతేడాది కూడా ఆర్టీసీ యాజమాన్యం ఇదే తరహాలో రాములవారి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్ల వద్దకే అందించంగా.. నాడు ప్రజల నుంచి అనూహ్య స్పందన రావడంతో ఈ ఏడాది కూడా పంపిణీ చేసేందుకు ముందుకువచ్చింది.

రూ.151 చెల్లించి వివరాలు నమోదు చేసుకోవాలి

రాములవారి తలంబ్రాలు కావాలనుకునే భక్తులు టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్ కేంద్రాల్లో రూ.151 చెల్లించి వివరాలు నమోదు చేసుకోవాలి. సీతారాముల కల్యాణం అనంతరం ఆర్టీసీ కార్గో సర్వీస్ ద్వారా వివరాలు నమోదు చేసుకున్న భక్తుల ఇంటివద్దకు నేరుగా కల్యాణ తలంబ్రాలను తీసుకువస్తుంది. భద్రాచలంలో రాములవారి కల్యాణాన్ని తిలకించేందుకు వెళ్లడానికి వీలు కాని దూర ప్రాంత భక్తులు తమ తమ పరిధిలోని డిపోలను సంప్రదించి.. రూ.151 చెల్లిస్తే నేరుగా ఇళ్లకే తలంబ్రాలు వస్తుండడంతో ఎక్కువ సంఖ్యలో భక్తులు మొగ్గు చూపే అవకాశం ఉంది. గత సంవత్సరం ఆర్టీసీ వరంగల్ రీజియన్‌లోని 9 డిపోల పరిధిలో 7,888 మంది బుక్ చేసుకోగా ఆర్టీసీకి రూ. 9,15,008 ఆదాయం వచ్చింది. ఈ సంవత్సరం రూ.15లక్షల ఆదాయం వస్తుందని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. తలంబ్రాలు కావాలనుకునే భక్తులు ఈనెల 17వ తేదీ వరకు ఆర్టీసీ లాజిస్టిక్ కేంద్రాల్లో వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించింది.

తలంబ్రాల కోసం డిపోల వారీగా సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

వరంగల్ రీజియన్	93913 20465
వరంగల్-1డిపో	91542 98759
హనుమకొండ	91542 98761
పరకాల	91542 98764
భూపాలపల్లి	91542 98764
నర్సంపేట	91542 98763
జనగామ	91542 98762
తొర్రూరు	91542 98766
మహబూబాబాద్	91542 98768

భక్తులకు మంచి అవకాశం

టి. పవన్ కుమార్, వరంగల్ ఆర్టీసీ లాజిస్టిక్ ఏటీఎం మేనేజర్




దూర ప్రాంతాల్లో ఉండి భద్రాచలంలో జరిగే రాముల వారి కల్యాణానికి వెళ్లలేని భక్తులకు ఇది మంచి అవకాశం. రాములవారి కల్యాణ తలంబ్రాలను తెప్పించుకుని తమతమ కుటుంబసభ్యులు, బంధువుల పెళ్లి తలంబ్రాల్లో కలిపితే అంతా శుభమే జరుగుతుందని నమ్ముతారు. ఎంతో పవిత్రమైన ఈ తలంబ్రాలను ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. వరంగల్ ఆర్టీసీ రీజియన్ పరిధిలోని తొమ్మిది డిపోలలో ఉన్న లాజిస్టిక్ కేంద్రాలలో పేరు నమోదు చేసుకోవచ్చు.

ఇంటిపై దాడిచేసి... భార్యను కిడ్నాప్ చేశారు..

పోలీసులకు భర్త ఫిర్యాదు

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 9 : భార్య బంధవులు తన కుటుంబసభ్యులపై దాడి చేసి తన భార్యను కిడ్నాప్ చేశారని మహిళ భర్త అరవింద్ హనుమకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే.. పరకాల మండలం పోచారంకు చెందిన అబ్బోజ్ అరవింద్ భూపాలపల్లి జిల్లా బుద్దారంకు చెందిన మాల స్వప్న గత రెండేళ్లుగా ప్రేమించుకున్నారు. పెద్దలను ఒప్పించడానికి ప్రయత్నం చేయగా ఒప్పుకోకపోవడంతో జనవరి 26న కొత్తగట్టు ఆలయంలో పెళ్లి చేసుకున్నారు. ఆ తర్వాత అరవింద్ వాళ్ల అమ్మమ్మతో కలిసి రెడ్డికాలనీలో కాపురం పెట్టారు. ఈ క్రమంలోనే స్వప్న కుటుంబసభ్యులు అరవింద్‌ను బెదిరింపులకు పాల్పడుతూ వస్తున్నారు. సోమవారం సాయంత్రం రెడ్డికాలనీలోని అరవింద్ ఉంటున్న ఇంటిపై స్వప్న కుటుంబసభ్యులు దాడి చేసి స్వప్నను బలవంతంగా లాక్కెళ్లి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశారు. దీంతో తనతో పాటు తన భార్యపై దాడిచేసి భార్యను కిడ్నాప్ చేశారని అరవింద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ముగ్గురు వ్యక్తులపై వివిధ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



వ్యవసాయంలో ఆధునికత..!

- మందుల పిచికారీకి డ్రోన్ల వినియోగం
- పల్లెలకు విస్తరించిన హైటెక్ పద్ధతులు
- సమయం ఆదా అవుతుందంటున్న రైతన్నలు

మహదేవపూర్ రూరల్, ఏప్రిల్ 9 : వ్యవసాయంలో రాణించేందుకు రైతన్నలు కొత్త పుంతలు తొక్కుతున్నారు. రోజు రోజుకు ఆధునిక పద్ధతులను అవలంభిస్తూ వ్యవసాయంలో నూతన ఒరవడిని సృష్టిస్తున్నారు. సమయం ఆదా చేయడంతో పాటు కూలీకూడ తక్కువేనని చెబుతున్నారు. ఎడ్ల నాగలి దుక్కులతో ప్రారంభమైన వ్యవసాయం ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, వరినాటు యంత్రాల వరకు విస్తరించాయి. తాజాగా వరి, పత్తి, మిరప చేలల్లో పురుగు మందులతో పాటు యూరియా, డీఏపీ తదిర మందులను పిచికారి చేసేందుకు డ్రోన్లను సైతం రైతులు వినియోగించుకుంటున్నారు. పట్టణాలకు మాత్రమే పరిమితమైన ఆధునికత పల్లెలకు విస్తరించడంతో రైతన్నలు సంబురపడుతున్నారు.



డ్రోన్‌తో పురుగుమందును పిచికారి చేస్తున్న యువరైతు నగేష్

డ్రోన్‌తో ఉపాధి.. రైతుకు సమయం ఆదా!

మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి, మేడిగడ్డ, సూరారం గ్రామాల్లో వరి పొలాల్లో పురుగు మందుల పిచికారికి రైతులు డ్రోన్లను వినియోగిస్తున్నారు. సూరారం గ్రామానికి చెందిన గంగారపు నగేష్ అను యువ రైతు రూ.5.80లక్షల వ్యయంతో డ్రోన్‌ను కొనుగోలు చేసి స్థానికంగా ఉపాధీ పొందుతున్నాడు. డ్రోన్ చార్జేబుల్ బ్యాటరీతో పనిచేస్తుండటంతో ఖర్చుకూడ తక్కువేనని చెబుతున్నాడు. ఒక్కో ఎకరాకు రూ.500వరకు పిచికారి చేసినందుకు చార్జీలు తీసుకుంటున్నాడు. ఒక్కో ఎకరాకు మందును పిచికారి చేసేందుకు కేవలం 5 నుండి 10నిమిషాల సమయం పడుతుందని, రిమోట్‌తో డ్రోన్‌ను ఆపరేట్ చెయ్యొచ్చని చెబుతున్నారు. దీంతో రైతులు కూలీల కొరతను అధిగమించడంతో పాటు సమయం కూడ ఆదా అవుతుందని చెబుతున్నారు.

మొత్తానికి పల్లెల్లోనూ వ్యవసాయానికి డ్రోన్ వినియోగం అందుబాటులోకి రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఆధునిక పద్ధతులవైపు మొగ్గు చూపితే మంచి లాభాలు పొందొచ్చని వ్యవసాయ శాఖ అధికారులు సైతం రైతులకు సూచిస్తున్నారు. కాని పల్లెల్లో డ్రోన్ల వినియోగంపై అవగాహన లేకపోవడంతో డ్రోన్‌వ్యవసాయంపై అపోహ పడుతున్నారు. అధికారులు దీనిపై అవగాహన కల్పిస్తే డ్రోన్ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉంది.



పట్టుబడిన బైక్‌లను పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న దృశ్యం

కోడి పందాల స్థావరంపై పోలీసుల దాడులు

- 29 బైకులు, 4 కార్లు, 33 కోళ్లు స్వాధీనం
- పది మందిపై కేసు నమోదు

నెల్లికుదురు, ఏప్రిల్ 9 : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కాచికల్ శివారు ఆకేరువాగు ఒడ్డున కొంత మంది కోడిపందెంల ఆడుతోండగా ఆ స్థావరంపై మంగళవారం సాయంత్రం పోలీస్‌లు దాడులు చేశారు. ఎస్సై క్రాంతికిరణ్ కథనం ప్రకారం. ఖమ్మం, నల్లగొండ, తొర్రూరు, మహబూబాబాద్‌కు చెందిన 10 మంది ఆకేరువాగు ఒడ్డున కొడిపందెంలు ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆ స్థావరంపై దాడి చేసినట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు. 33 కోళ్లు, 29 బైక్‌లు 4కార్లు, రూ. 48,200 నగదును సీజ్ చేశారు. పది మందిపై కేసులు నమోదు చేసి, విచారణ చేస్తున్నట్లు వివరించారు.

ఓటరు నమోదు శాతం పెంచడమే లక్ష్యం



- ఏప్రిల్ 15 దరఖాస్తు గడువు
- ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌ల ద్వారా దరఖాస్తులు
- గతంలో పలుమార్లు అవకాశం
- యువతలో కానరాని స్పందన
- అవగాహనకు కాలేజీల్లో చైతన్య కార్యక్రమాలు
- ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు 33.43లక్షల ఓటర్లు నమోదు

హనుమకొండ, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదుకు ఎన్నికల సంఘం ఏప్రిల్ 15 వరకు అవకాశం కల్పించింది. పోలింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. ఇంతకుముందు కూడా పలుమార్లు ఓటరు నమోదు చేపట్టినప్పటికీ ఆశించిన స్పందన రాలేదు. విద్య, ఉద్యోగాల నిమిత్తం వివిధ ప్రాంతాల్లో ఉంటున్నవారికి ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి వీలు కావడం లేదు. దీంతో వారు ఎక్కడ ఉన్నా.. ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవడానికి ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చింది. ఈసీ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం విద్యాసంస్థల్లో అవగాహన సదస్సులు నిర్వహించినప్పటికీ ఇంకా చాలామంది తమ ఓటును నమోదు చేసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

మరో అవకాశం

లోక్‌సభ ఎన్నికల్లో అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటర్లుగా పేరు నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగించుకునేకునేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటివరకు పేర్లు నమోదు చేసుకోని వారికి మరో అవకాశం కల్పించింది. ఈఏడాది ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు కొత్తగా ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకోడానికి అవకాశం కల్పించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. త్వరలో నిర్వహించే లోక్‌సభ ఎన్నికల పోలింగ్ శాతాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టిని సారించింది. 2023 నవంబర్ 30న నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్‌శాతం తగ్గడంతో ఈసారి అర్హులైన ప్రతీ ఒక్కరిని గుర్తించి పేర్లు నమోదు చేసుకునేలా జాగృతం చేస్తున్నారు. కొత్త ఓటర్ల పేర్ల నమోదుతోపాటు జాబితాల్లో మార్పులు, చేర్పులు, అనర్హుల పేర్ల తొలగింపునకు అవకాశం కల్పించారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌తోపాటు సంబంధిత తహసీల్దార్ కార్యాలయాల్లో ఫారాలను పూర్తి చేసి అందజేసేలా బీఎల్‌వోలు శ్రద్ధ తీసుకుంటున్నారు.

అవగాహన

యువతను చైతన్యం చేసి ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల అధికారులు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వీప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ, ఇంజనీరింగ్, వైద్య కళాశాలల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఓటు ఆవశ్యకత, దాని వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను యువతకు వివరించి పేర్లు నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు కార్యాచరణను రూపొందించి అమలు చేస్తున్నారు. 2024 ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు కళాశాలల్లో నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో పేర్లు నమోదు చేసుకునేలా దరఖాస్తులు అందచేయనున్నారు. మరోసారి పేర్ల నమోదుకు అవకాశం కల్పించినందు వల్ల అర్హులైన వారంతా పేర్లు నమోదు చేసుకునేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు.

సాధారణంగా నామినేషన్ల గడువు చివరి రోజు వరకు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చు. పరిశీలన, నోటీసుల జారీ, దరఖాస్తుదారుల సమాదానాల కోసం కనీసం వారం రోజులు గడువు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 15 వరకు గడువు ఇచ్చారు.

ఆన్‌లైన్‌లో ఓటు నమోదు

ఓటు హక్కు నమోదు కోసం ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఓటు కావాల్సిన వ్యక్తి ఫోన్ నెంబరుతో రిజిస్టర్ చేసుకొని లాగిన్ కావాల్సి ఉంటుంది. రిజిస్టర్ యూజ్ ఏ న్యూ ఓటర్ విభాగంపై క్లిక్ చేస్తే ఫారం-6 అప్లికేషన్ ఫాం ఫర్ న్యూ ఓటర్స్ అనే భాగం కనిపిస్తుంది. అందులో పేర్కొన్న వివరాలన్నీ నింపి సబ్మిట్ చేయాలి. వెబ్ సైట్‌లో దరఖాస్తు ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు.

ఆఫ్‌లైన్ ద్వారా..

ఓటు హక్కు నమోదు కోసం ఆఫ్‌లైన్ (దరఖాస్తు చేసుకోవడం) ద్వారా ఫాం-6 బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వో)లకు ఇవ్వొచ్చు. ప్రతీ నియోజకవర్గానికి డివిజన్‌స్థాయి అధికారిని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్‌వో)ని ఎన్నికల సంఘం నియమించింది. వారి కార్యాలయాల్లోనూ దరఖాస్తులు అందజేయవచ్చు. ప్రతీ మండలంలో తహసీల్దార్ లేదా డిప్యూటీ తహసీల్దార్లకు ఓటు నమోదు కోసం దరఖాస్తు ఇచ్చేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది.

అనుబంధ జాబితా

ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే లోక్‌సభ ఎన్నికలకు తుది జాబితా విడుదలైంది. కొత్తగా పొందే వారు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవచ్చా? లేదా సందేహాలున్నాయి. ఏప్రిల్ 1వ తేదీ నాటికి ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చి అదనంగా కొత్త అనుబంధ జాబితాను విడుదల చేస్తారు.

ఓటర్లు

ఉమ్మడి జిల్లాలో రెండు లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్నాయి. హనుమకొండ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కలిపి మొత్తం 18,16,500 మంది ఓటర్లు ఉన్నారు. మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లను కలుపుకొని 15,26,998 ఓటర్లు ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 33,43,498 మంది ఓటర్లు ఇప్పటికే నమోదు చేసుకొని ఉన్నారు.

ఘనంగా క్రోధి నామ సంవత్సర వేడుకలు



కాటారం మండలంలోని తన స్వగ్రామం ధన్వాడలో మంత్రి శ్రీధర్‌బాబుకు ఉగాది పచ్చడి ప్యాక్‌ను అందిస్తున్న మహిళలు



మంగపేట మండలం కమలాపురంలో పంచాంగాన్ని వింటున్న భక్తులు

కాటారం, ఏప్రిల్ 9: మండలంలో తెలుగు నూతన సంవత్సరాది పర్వదినమైన ఉగాది వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రజలంతా శ్రీ క్రోధి నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పండుగను వైభవంగా జరుపుకున్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్వగ్రామమైన ధన్వాడ దత్తాత్రేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. పలువురు మహిళలు ఉగాదిపచ్చడికి అవసరమయ్యే షడ్రుచుల వస్తువులను మంత్రికి కానుకగా అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలంతా బాగుండాలని దేవుణ్ణి కోరుకున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మండలంలోని ప్రజలంతా ఉదయాన్నే తలంటు స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని సేవించి, బూరెలు తిని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. రైతులు నాగళ్లు, ఎద్దులు, ట్రాక్టర్లను పసుపు, కుంకుమలతో అలంకరించి ఏరువాక సాగించారు. ఉగాది రోజున పనులు మొదలెడితే ఆ ఏడాది పంటలు బాగా పండుతాయనే నమ్మకంతో అనాదిగా వస్తున్న ఆచారమైన ఏరువాక(సాగుబాటు)ను రైతులు జరిపారు. మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లోని ఆలయాల్లో వేదపండితులు నాగరాజుశర్మ, కృష్ణమోహన్‌శర్మ, గణేష్‌శర్మ, ప్రవీణ్‌శర్మ, లక్ష్మీకాంత్‌శర్మ, పాండే ప్రత్యేక పూజలు జరిపి పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

• గణపురం: మండల వ్యాప్తంగా ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని కోటగుళ్లు, రెడ్డిగుడి, సీతారామాంజనేయస్వామి ఆలయం, కేటీపీపీలోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. షడ్రుచులతో కూడిన పచ్చడిని ఆరగించారు. అనంతరం పండితుల వద్ద పంచాంగ శ్రవణం చేశారు. రైతులు సాయంత్రం తమ వ్యవసాయ భూముల వద్ద కొత్త సాలు చేశారు.

• రేగొండ: మండల వ్యాప్తంగా ప్రజలు ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయం, రామాలయంలో అర్చకులు సురేష్ ఆచార్య, కోటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు బుచ్చమాచార్యులు పంచాంగ శ్రవణం చేశారు. కోటంచ ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు. ఆలయ ఈవో మహేశ్, ఆలయ చైర్మన్ భిక్షపతి భక్తులకు ఉగాది పచ్చడిని అందచేశారు.

• చిట్యాల: మండల వ్యాప్తంగా ఉగాది పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. రైతులు పంట చేలల్లో కొత్తసాలుతో పనులు చేపట్టారు. ప్రతి ఇంట్లోనూ షడ్రుచుల ఉగాది పచ్చడితో పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణం చేపట్టారు.

• వెంకటాపూర్(రామప్ప): మండలకేంద్రంతోపాటు 23 గ్రామ పంచాయతీల్లోని ప్రజలు ఉగాది పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని సీతారామాంజనేయస్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు ముడుంబ రఘునాథాచార్యులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నరెడ్ల భాస్కర్, వర్తకసంఘం సభ్యులు రమణారెడ్డి, సాంబయ్య, లక్ష్మారెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

• వెంకటాపురం(నూగూరు) : ఉగాది పర్వదిన వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు తెల్లవారుజాము నుంచే ఇళ్ల గుమ్మాలకు మామిడి, వేపాకు తోరణాలను అలంకరించారు. ఇంట్లో పూజలు నిర్వహించి ఉగాది పచ్చడి తయారు చేసి సేవించారు. రైతులు తమ పంట పొలాల్లో ఏరువాక సాగించారు. సాయంత్రం మండల కేంద్రంలోని శివాలయంలో వేదపండితులు పంచాంగ శ్రవణం చేశారు.

• మల్హర్ : మండల కేంద్రమైన తాడిచర్లతోపాటు అన్ని గ్రామాల్లో తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తాడిచర్ల వెంకటేశ్వర ఆలయంలో అర్చకులు ప్రహ్లాద్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం నిర్వహించిన పంచాంగ శ్రవణంలో భక్తులు పాల్గొన్నారు.

• మంగపేట: ఉగాది పండుగను మండలంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కొందరు భక్తులు గోదావరినదిలో పుణ్య స్నానాలు ఆచరించి కులదైవాలకు పూజలు చేశారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి, ఇతర పిండివంటలు, బచ్చాలు ఆరగించారు. ఆయా దేవాలయాలల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. సాయంత్రం గ్రామాల కూడలిల్లో, దేవాలయాల్లో పంచాంగ శ్రవణాలు నిర్వహించారు.

కాళేశ్వరాలయంలో పంచాంగ శ్రవణం

మహదేవపూర్ రూరల్, ఏప్రిల్ 9 : మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రధాన అర్చకుడు ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. తెలుగు నూతన సంవత్సరంలో తమ భవిష్యత్ ఎలా ఉంటుందో తెలుసుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి శర్మ, వేద పండితులు వైకుంఠపాండా, సుబ్రహ్మణ్య శర్మ, ఆలయ సూరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

కాళేశ్వరుడి ఆదాయం 5, వ్యయం 5

కాళేశ్వరాలయంలో జరిగిన పంచాంగం శ్రవణంలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. క్రోధి నామ సంవత్సరంలో కాళేశ్వరుడి పేరున ఆదాయం 5, వ్యయం 5 ఉండగా.. ముక్తీశ్వరుడి పేరున ఆదాయం 2, వ్యయం 14గా ఉన్నట్లు పండితులు చెప్పారు. ఈ ఏడాది ఆలయం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు.



భూపాలపల్లిలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఆయన సతీమణి జ్యోతి

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

మహాముత్తారం, ఏప్రిల్ 9: మండలంలోని బోర్లగూడెం గ్రామంలో గుడుంబా స్థావరాలపై పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించినట్టు ఎస్సై మహేందర్ తెలిపారు. ఆ గ్రామానికి చెందిన బోడ దేవ్‌సింగ్ గుట్టుగా గుడుంబా తయారు చేస్తున్నడనే సమాచారంతో దాడులు నిర్వహించామన్నారు. 200 లీటర్ల గుడుంబా, 5 వేల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారు చేస్తున్న దేవ్‌సింగ్‌తోపాటు అతడికి సహకరించిన జంగపల్లి తిరుపతి, లవుడియా తిరుపతిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గుడుంబా తయారు చేయడానికి ఉపయోగించిన చక్కెర, ఈస్ట్ సరఫరా చేసిన బోర్లగూడెం గ్రామానికి చెందిన కిరాణ షాపు యాజమాని నరసింహ, కాటారానికి చెందిన బొమ్మ మహేష్‌పై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బాధితులను పరామర్శించిన మంత్రి సీతక్క



చికిత్స పొందుతున్న రవీందర్‌ను పరామర్శిస్తున్న మంత్రి సీతక్క

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 9: ములుగు మండలంలోని జీవంతరావుపల్లి వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న జాకారం గ్రామానికి చెందిన గుగులోత్ రవీందర్, అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని పాల్‌సాబ్‌పల్లి గ్రామానికి చెందిన శెట్టి విజయను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క మంగళవారం పరామర్శించారు. హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను ఆమె కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఏసమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని నాయకులకు సూచించారు.

మంత్రి వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, నాయకులు మావూరపు తిరుపతిరెడ్డి, జక్కుల రేవంత్, శ్రీకాంత్‌రెడ్డి, రాజేందర్, రామకృష్ణ ఉన్నారు.

కాంగ్రెస్‌లో వర్గపోరు!

మండల అధ్యక్షుడి ఎంపికపై అసమ్మతి స్వరాలు

వాజేడు, ఏప్రిల్ 9: కాంగ్రెస్ మండల అధ్యక్షుడి ఎంపికపై ఆ పార్టీ నాయకుల్లో అసమ్మతి స్వరాలు వినిపిస్తున్నాయి. సోమవారం ఆ పార్టీ భద్రాద్రి కొత్తగుడెం డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య వాజేడు మండలానికి చెందిన బొల్లె డెనార్జునరావును కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రం అందజేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తుండగా మరికొందరు ఆక్షేపిస్తున్నారు. మాజీ అధ్యక్షుడు దాట్ల సీతారామరాజు(వాసు) మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పొదెం వీరయ్య తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తికి అధ్యక్ష పదవి కట్టబెట్టారని ఆరోపించారు. కనీసం తమకు సమాచారం కూడా ఇవ్వకుండా ఏకపక్షంగా అధ్యక్షుడిని ప్రకటించడం సబబు కాదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వీరయ్య గెలుపుకోసం అహర్నిశలు పనిచేసిన తమను ఆయన పట్టించుకోవడం లేదన్నారు. మండల పర్యటనకు వస్తూ కనీసం సమాచారం ఇవ్వకుండా హడావిడిగా అధ్యక్షుడిని ప్రకటించడం విడ్డురమన్నారు. ఈ వ్యవహారాన్ని మంత్రుల దృష్టికి, వీలైతే సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి సైతం తీసుకెళ్తామన్నారు. ప్రస్తుత అధ్యక్షుడి ఎంపికను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తేల్చి చెప్పారు.

బహిర్గతమైన విభేదాలు

వాజేడు కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి. భద్రాచలం డివిజన్‌లోని వాజేడు మండలంలో ఉన్న కొందరు కాంగ్రెస్ నాయకులు సీతక్క అనుచరులు కాగా మరి కొందరు పొదెం వీరయ్యకు, ఇంకొందరు మంత్రి పొంగులేటికి ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పొదెం వీరయ్యకు కాంగ్రెస్ టికెట్ కేటాయించినా ఆయన ఓటమి చెందారు. మంత్రి పొంగులేటి అనుచరుడైన ప్రస్తుత ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గెలుపు వెనుక పొంగులేటి అనుచరులు ఉన్నారని వీరయ్య భావిస్తున్నారు. కాంగ్రెస్‌లో ఉంటూ బీఆర్ఎస్ అభ్యర్థికి సహకరించారని గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో వీరయ్య ఆయన చేరికను స్వాగతించడం లేదని తెలుస్తోంది. కాంగ్రెస్‌లో చేరిన తెల్లంను కలిసేందుకు వాజేడు నుంచి భారీగా కాంగ్రెస్ నాయకులు వెళ్లి ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ నేపథ్యంలో పొదెం వర్గానికి చెందిన వ్యక్తిని అధ్యక్షుడిగా ప్రకటించడంతో మరో వర్గం నాయకులు ఆయన ఎంపికపై బాహాటంగానే విమర్శిస్తున్నారు. అధ్యక్షుడిని తొలగించేందుకు ఎంత దూరమైన వెళ్తామని అంటున్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు తల్లడి ఆదినారాయణ

పురుగుల మందు తాగి ఆత్మహత్య



కార్తీక్ మృతదేహం

వెంకటాపురం(నూగూరు), ఏప్రిల్ 9: పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వీఆర్కేపురంలో మంగళవారం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కార్తీక్(26) కుటుంబ కలహాలతో మన స్తాపం చెంది గ్రామశివారులో పురుగుల మందు తాగాడు. గమనించిన గ్రామస్థులు కార్తీక్‌ను వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఉరేసుకొని..



సదయ్య (ఫైల్)

చిట్యాల: ఉరేసుకొని ఓ వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటుచే సుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన నాంపల్లి సదయ్య (55) రాజ మణి దంపతుల ఏకైక కుమారుడు శ్రావణ్‌కుమార్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ అక్కడే ఉంటున్నాడు. సదయ్య కొంత కాలంగా షైబీపీ, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. సోమవారం రాత్రి అర్ధరాత్రి వరకు భార్య రాజమణితో మాట్లాడుతూ తమకు ఆడబిడ్డ ఉన్నా బాగా చూసుకోనేదని మదన పడ్డాడు. అనంతరం ఉదయం నిద్రలేచే సరికి భర్త ఇంట్లో కనిపించకపోవడంతో రాజమణి ఇంటి పరిసరాల్లో వెతుకుతుండగా సదయ్య మామిడి చెట్టుకు వేలాడుతూ కనిపిం చాడు. చుట్టుపక్కల వారు ఆస్పత్రికి తీసుకువెళ్లేం దుకు ప్రయత్నించగా అప్పటికే మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై గందమనేని శ్రావణ్‌కుమార్ తెలిపారు.

ఆలయాలపై పట్టింపేదీ?

(5వ పేజీ తరువాయి)

జాతర జరుగుతంది. ఈ జాత రకు కోటిన్నరమందికిపైగా భక్తులు హాజరవతారు. జాతరప్పుడే కాకుండా మిగతా రోజుల్లోనూ నిత్యం వేలాది మంది భక్తులు వనదేవతలను దర్శించుకొని మొక్కులను చెల్లించుకుంటున్నారు. ఒక్క మేడారం జాతర ఆదాయం రూ.12 కోట్లపైనే ఉంటుండగా.. మిగతా ఆలయాల ద్వారా ఏటా రూ.100కోట్లకుపైగా ఆదాయం సమకూరుతోంది.

గాడితప్పుతున్న పాలన

ఆలయాలకు ధర్మకర్తలను నియమించకపోవడం వల్ల వాటి పాలన గాడితప్పుతోంది. చిన్న ఆలయాలను అటుంచితే పెద్ద ఆలయాలకు పాలక మండళ్లను నియమించే విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్న డిమాండ్ వినిపిస్తోంది. ఉమ్మడి జిల్లాలోని ప్రధాన ఆలయాల్లో ఒకటి రెండింటికి మినహా మిగతా వాటికి చాలా కాలంగా ధర్మకర్తల మండళ్లు లేవు. శివరాత్రి, సంక్రాంతి తదతర పర్వదినాల సందర్భంగా ప్రధాన ఆలయాల్లో ఉత్సవాలు, జాతరలను పెద్ద ఎత్తున నిర్వహించే సమయాల్లో మాత్రం ఉత్సవ కమిటీలు, ఆలయ పునరుద్ధరణ కమిటీల పేరుతో పది, పదకొండు రోజులకు గాను వీటిని తాత్కాలికంగా ప్రభుత్వం నియమిస్తోంది. ఇటీవల జరిగిన మేడారం సమ్మక్క సాలరమ్మ జాతరకు కూడా పూర్తి స్థాయి ధర్మకర్తల మండలిని వేయకుండా పునరుద్ధరణ కమిటీని వేయడంతో నిధుల వ్యయం. జాతర పనులపై నిఘా లేకుండా పోయింది. ఆ తర్వాత అసలు పట్టించుకున్న వారే లేరు. పూర్తిస్థాయి పాలకవర్గాలు లేకపోవడంతో ఆలయాల నిర్వహణపై నియంత్రణ కొరవడుతోంది. వాటి ఆదాయ, వ్యయాలపై పారదర్శకత లోపిస్తోంది. జవాబుదారీ తనం లోపించి.. ఆలయాల అభివృద్ధి కుంటుపడుతోంది.

టెండర్లలో గోల్‌మాల్

దేవాలయాల్లో నిత్యపూజా కైంకర్యాలకు అవసరమయ్యే పూజాసామగ్రి, నిత్యావసర వస్తువుల సరఫరాలో కాంట్రాక్టర్లు పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడడానికి కారణం భక్తుల పక్షాన నిలదీసేవారు లేకపోవడమే కారణం. ధర్మకర్తల మండళ్లు లేకపోవడంతో అధికారులు చేసిందే చట్టం, చెప్పిందే వేదమవుతోంది. కమీషన్లకు అలవాటు పడిన అధికారులు ఆలయ నిబంధన ప్రకారం టెండర్లలో కోట్ చేసిన విధంగా సరుకులు పంపిణీ జరకపోయినా పెద్దగా పట్టించుకోవడం లేదు. నాణ్యమైన వస్తువులు సరఫరా చేస్తామని టెండర్లు దక్కించుకుని నాసిరకం వస్తువులు పంపిణీ చేస్తున్నా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాసిరకం వస్తువులకు కూడా మార్కెట్ ధరల కన్నా రెట్టింపు రేట్లు వసూలు చేస్తూ దేవస్థానాల సొమ్మును లూటీ చేస్తున్నా అడిగేవారు లేని పరిస్థితి ఏర్పడింది. కొన్ని చోట్ల అధికారులే బినామీ కాంట్రాక్టర్ అవతారమెత్తి దేవాలయాలకు సరుకులను పూర్తిగా సరఫరా చేయకుండానే బిల్లులుపెట్టి డబ్బులు డ్రా చేసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలతో పాటు మిగిలిన రోజుల్లో లడ్డూ, పులిహోర, నిత్యాన్నదానం, స్వామివారికి నిత్యనివేదన, వీఐపీలు, భక్తులకు అన్నదానం తదితరవాటి కోసం ఏటా ఆలయానికి నిత్యావసర వస్తువులు అవసరం అవుతాయి. అలయ అధికారులు వస్తువులను నేరుగా కొనుగోలు చేయకుండా సరుకులు కొనేందుకు ఆన్‌లైన్‌లో టెండర్లను పిలుస్తారు. తక్కువ ధరలకు సరుకులను పంపిణీ చేస్తామని పలు వ్యాపార సంస్థలు, ట్రేడర్స్ ధరలను కోట్ చేసి ఆన్‌లైన్‌లో టెండర్ దాఖలు చేస్తారు. పంపిణీదారులు ఏపీసీ, హెచ్‌ఆర్‌ఐ ఎండోమెంట్ యాక్ట్ 30/87 ప్రకారం నిబంధనలకు లోబడి సరుకులు పంపిణీ చేయాలి. కానీ ఇవేం జరగడం లేదు. అధికారుల అండదండలతో కొందరు బడా కాంట్రాక్టర్లే ఏళ్ల తరబడి టెండర్లను దక్కించుకుంటున్నారు. సరుకుల సరఫరాను వారే కొనసాగిస్తున్నారు. ధర్మకర్తల మండళ్లు ఉంటే ఈ అక్రమాలకు కొంత మేరకైనా అడ్డుకట్టపడేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆలయాల ధర్మకర్తల మండళ్లలో రాజకీయ అధికార పార్టీల నేతలే సభ్యులుగా ఉండడం వల్ల అవి రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారతాయన్న అభిప్రాయం ఉందని, కానీ ఆ కారణంతో నియమించకపోతే ఆలయాలు అధికారుల ఆదాయార్జన కేంద్రాలుగా మారుతాయన్న వాస్తవాన్ని కూడా ప్రభుత్వం గుర్తించాలని భక్తులు కోరుతున్నారు.

రామప్పను సందర్శించిన భూపాలపల్లి ఎస్పీ



రామలింగేశ్వర స్వామిని దర్శించుకుంటున్న భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే

వెంకటాపూర్(రామప్ప), ఏప్రిల్ 9: మండలంలోని రామప్ప దేవాలయాన్ని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే కుటుంబసభ్యులతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, పూజారులు ఆయనకు స్వాగతం పలికారు. రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎస్పీకి అర్చకులు ఉమాశంకర్, హరీష్‌శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శిల్పకళా సంపదను వీక్షించిన ఎస్పీ మంత్రముగ్ధులయ్యారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



పోచమ్మతల్లికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

మొగుళ్లపల్లి, ఏప్రిల్ 9: మండలంలోని పలు గ్రామాల్లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలు పోచమ్మ బోనాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య పోచమ్మ ఆలయానికి చేరుకుని పసుపు ,కుంకుమ, కల్లు, నైవేద్యం సమర్పించి చల్లంగా చూడు తల్లీ అంటూ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కోళ్లు, మేకలు, గొర్రెలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. దీంతో ఆయా గ్రామాల్లోని పోచమ్మ దేవాలయాల వద్ద సందడి వాతావరణం నెలకొంది.

గుడుంబాను అరికట్టాలి : మాలమహానాడు

మంగపేట, ఏప్రిల్, 9: మండలంలో గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు కర్రి శ్యాంబాబు విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి గుడుంబాను అరికట్టాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజుపేట పరిసర గ్రామాల్లో గుడుంబా అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం నుంచి బ్రాహ్మణపల్లి మీదుగా గుడుంబాను ద్విచక్ర వాహనాలపై తీసుకొచ్చి అమ్ముతున్నారని అన్నారు.

చికిత్స పొందుతూ మృతి



మల్లేష్ (ఫైల్)

కాటారం, ఏప్రిల్ 9: బైక్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మండలంలోని గారెపల్లి గ్రామానికి చెందిన జిల్లెల్ల మల్లేష్(55) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గత నెలలో గంగారం గ్రామానికి చెందిన మల్లేష్ సోదరుడి భార్య విజయనిర్మల గుండెపోటుతో మృతి చెందింది. గత నెలాఖరులో ఆమె దశదినకర్మ ఉండగా మల్లేష్ బైక్‌పై కార్యక్రమానికి హాజరయ్యాడు. తిరుగు ప్రయాణంలో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్టును ఢీకొట్టింది. దీంతో మల్లేష్ మెడ నరాలు, తలకు బలమైన గాయాలయ్యాయి. అతడిని హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడే చికిత్స పొందుతూ మృతిచెందాడు.

రంజాన్ సరుకుల పంపిణీ



ముస్లిం మహిళలకు సరుకులు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 9: సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లింలకు ములుగులో మంగళవారం రంజాన్ సరుకులు పంపిణీ చేశారు. నిత్యావసరాలతోపాటు రంజాన్ సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రమేష్, బేతి సాయిరెడ్డి, సుత్రాం, రాజ్‌కుమార్, బన్నీతోపాటు ఎస్డీ.షకీల్, ఎమ్డీ.ఖుత్బుద్దీన్, జహీర్, జాఫర్‌పాషా, ముబషిర్, మాధవిలత, నీలాదేవి, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు

మహాముత్తారం, ఏప్రిల్ 9: ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా జరిగాయి. సమాజంలో ఎన్ఎస్‌యూఐ పాత్ర ఎంతో కీలకమని ఆ సంఘం నేతలు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేసిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మరింత పట్టుదలతో పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుట్టపాక వీరస్వామి, నాయకులు శ్రీశైలం, భాస్కర్, భానుచందర్, కమలాకర్, పూర్ణచందర్ పాల్గొన్నారు.


'శ్రీ క్రోధి' సంబరాలు

(5వ పేజీ తరువాయి)

పాటు ఎక్కువ మంది రోగాల బారినపడే అవకాశాలుంటాయని శాస్త్రం చెబుతోందని వేద పండితులు వివరించారు.

భూపాలపల్లి జిల్లాకు శుభపరిణామాలే..

మంత్రి స్థానంలో శనేశ్వరుడు కావడం వల్ల నలుపు అంటే బొగ్గు ఎగుమతికి బాగా కలిసి వస్తుందని పండితులు అంటున్నారు. పేరు ప్రఖ్యాతలు వస్తాయని, పట్టణం బాగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కొత్త ప్రాజెక్టులు వస్తాయని, బొగ్గు ఉత్పత్తి బాగా జరుగుతుందని,. విద్యార్థులకు, కార్మికులకు బాగా కలిసి వస్తుందని చెబుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధనుస్సు రాశి కాగా అన్నీ శభాలే జరుగుతాయని వేద పండితులు అంటున్నారు.. 11ఆదాయం, ఐదు వ్యయం ఉండగా అభివృద్ధి ఉరకలేస్తుందని వివరించారు. వ్యాపార వాణిజ్య రంగాలు అభివృద్ధి చెందడమే కాకుండా రవాణా పెరుగుతుందని ఎర్కొన్నారు.



WANTED

★ Needed Female Staff Nurse (B.Sc Nursing / GNM) Part Time / Full Time. Cont : AMSA Clinic, Near NIT 100 Ft. Darga Road, Kazipet. Cont : 9848126146, 8297263952

AJW-168013

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. ఫోన్ : 9160900024 / 9640400073

AJH-14261

WANTED TEACHERS

★ To work in a reputed school in HNK, Pre-Primary, Pri High School All Subjects, Substitute Teachers, Incharge, Clerks, DTP, PET, Ayahs, Drivers (Licence), English Fluency is must for Teachers Residential Fecility is also available for Bachelor Teachers. AVANTHI HIGH SCHOOL, Near Zoo Park, Hunter Road, HNK. Cell : 9666024, 9666025025.

AJW-27505

సిద్ధి వినాయక వాటర్ ప్రూఫింగ్

★ మీ ఇల్లు కారుతుందా! స్లాబ్ లీకేజీ, గోడ చెమ్మలు, గోడ క్రాకులు, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్న బాత్ రూమ్ లీకేజీలు బ్రాండెడ్ కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం॥ ల గ్యారంటీతో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. సంప్ర.7989775119

AJH-002174

PLOTS FOR SALE

★ GWMC & KUDA అప్రూవ్డ్ లేఅవుట్ చింతగట్టు హన్మకొండలో అన్ని అభివృద్ధి పనులతో అమ్మబడును. కేవలం 15,000/-లకు గజం మాత్రమే. సంప్ర॥ 9849992488

AJW-5865

FLATS FOR SALE

★ KUDA కాలనీ 100 ఫీట్ల రోడ్ SPR School కు దగ్గరలో Stilt Plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంట్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సెల్ : 7660008666, 8309035091

AJW-27516

HOUSE FOR SALE

★ ములుగు రోడ్ కాకతీయ కెనాల్ కన్నెముల గణపతి టెంపుల్ దగ్గరలో G+1 తో గల గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న Independent House అమ్మకానికి కలదు. సెల్ : 7660008666, 8309035091

AJW-27517

HOUSE FOR SALE

★ ఉర్సు గుట్ట నుండి కాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్ ప్రక్కన భట్టుపల్లి SR Prime School కు ఎదురుగా గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Independent Houses అమ్మకానికి కలవు. సెల్ : 7660008666, 8309035091

AJW-27518

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232